# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 06 జూన్, 2024, పేజీలు 08


## సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,05జూన్,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు వరిధాన్యం కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యం మేరకు కేటాయించడం జరిగిందని, ఈ క్రమంలో ఆయా రైస్ మిల్లర్లు తమ నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమరాణితో కలిసి



సంబంధిత అధికారులతో సి.ఎం.ఆర్. ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 286 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయబడిన 281 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని, 5 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతులు, విక్రయించిన ధాన్యం వివరాలు ట్యాబ్లో నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు ఆయా మిల్లుల సామర్థ్యం మేరకు ధాన్యం కేటాయించి తరలించడం జరిగిందని, ధాన్యం పొందిన రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యం,అలసత్వం వహించిన రైసిమిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లికి తరలించిన ధాన్యం సంబంధిత నగదును ఆయా రైతుల ఖాతాలలో త్వరలోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొన్న నీల్వాయి పోలీసులు

**- పట్టుకున్న పత్తి విత్తనాల విలువ రూ.6,75,000/-**
**- ఒకరు అరెస్ట్, పరారిలో ముగ్గురు నిందితులు**



**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,05జూన్,సూర్య మేజర్ న్యూస్**
అక్రమంగా తరలిస్తున్న పత్తి విత్తనాలను నీల్వాయి పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం సిపి.శ్రీనివాస్ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం అందుకున్న పోలీసులు,వేమనపల్లి మండలం వ్యవసాయ అధికారితో కలిసి వేమనపల్లిలో ఫెర్రీ పాయింట్కి వెళ్లి ఎద్దుల బండి ద్వారా 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న నిందితుడు కోలా సాయికిరణ్ పట్టుకోవడం జరిగింది. పట్టుకున్న నకిలీ పత్తి విత్తనా ల విలువ రూ.6లక్షల 75వేలు ఉంటాయని అన్నారు.మిగితా ముగ్గురు పోలీస్ వారిని చూసి పారిపోవడం జరిగింది. మంచిర్యాల జిల్లాలో విక్రయించి అధిక లాభం పొందాలి



అనుకొన్నారని, కోలా సాయి కిరణ్‌ను విచారించగ నకిలీ విత్తనాలు సుమిత్,జంగా సంపత్ మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన తాలా కేకేదే ద్వారా సరఫరా చేయబడ్డాయి అని తెలిపాడు.నకిలీ పత్తి విత్తనాలతో పాటు ఒక ఎద్దుల బండిని పీఎస్ నీల్వాయికి తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.నకిలీ విత్తనాలు,నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ,కానిస్టేబుల్ రాజేందర్,రాజశేఖర్‌లను సీపీ ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందచేయడం జరిగింది.ఈ పత్రికా సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న డంపింగ్ యార్డు

**- వాసనతో ఇబ్బందులు పడుతున్న కళాశాల విద్యార్థులు**
**- వెంటనే తొలగించాలన్న మహేందర్ జాదవ్**

**నేరడిగొండ, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని చెత్తను ప్రభుత్వ కళాశాల పక్కన పోయడంతో దుర్వాసన వెదజల్లుతుందని గిరిజన లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు





మహేందర్ జాదవ్ అన్నారు.మండలంలోని చెత్తతో పాటు కోళ్ల చేపల వ్యర్థ పదార్థాలు పోయడంతో ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు దుర్గంధం రావడంతో కళాశాలకు రావాలంటే భయపడుతున్నారు.వాసనతో రోగాలను బారిన పడతారని అన్నారు.రోడ్డు వెంబడి వెళ్లాలన్న బాటసారులకు వాసన భరించలేకుంట ఉందని,వెంటనే ప్రభుత్వ అధికారులు ఈ కోళ్ల దుర్వాసన డంపింగ్ ఏరియాను తొలగించాలని అన్నారు.

## రేపటి నుంచి బడిబాట కార్యక్రమం

**....డీఈవో**

**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని



పెంచేందుకు చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు విద్యాశాఖ సూచించిన మార్గదర్శకాల ప్రకారం బడిబాటను నిర్వహించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

### ప్లాస్టిక్ వాడకం తగ్గించి

## సహజ సిద్ధమైన వస్తువులని వాడాలి

**కాసిపేట,జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఎఫ్డీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బుగ్గ దేవాలయం పరిసర ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ నీ సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.అనంతరం ఎఫ్డీఓ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యము తగ్గించేందుకు ప్రపంచదేశాలన్నీ పోరాడుతున్నాయని ,ప్లాస్టిక్ రహిత దేశం కోసం అందరూ పాటుపడాలని కోరారు.ప్లాస్టిక్ వాడకం తగ్గించి సహజ సిద్ధమైన వస్తువులని వాడాలని,ప్లాస్టిక్ భూమిలో కలిసిపోని పదార్థం అని,దాని వల్ల వాయు,నీటి, భూ కాలుష్యంనకు దారి తీస్తుందని అన్నారు.ఈ సంవత్సరం (2024), ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క థీమ్, “ భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత .” ఇది ఆరోగ్యకరమైన భూమిని తిరిగి తీసుకురావడం, ఎడారులను అభివృద్ధి చేయకుండా ఉంచడం, నీటి కొరతను నిర్వహించడం వంటి వాటితో ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ సుభాష్, డిప్యూటీఆర్ఓలు తిరుపతి,సతీష్, గౌరీ శంకర్, ప్రవీణ్ నాయక్, ఎఫ్ఎస్ఓ లు ప్రభాకర్, శ్రీనివాస్ లు,ఎఫ్ బి ఓ లు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com


# బయోమెట్రిక్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్





**మంచిర్యాల ప్రతినిధి, 05జూన్,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 9వ తేదీన జిల్లాలో జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో బయోమెట్రిక్ ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం ఎ.సి.పి. సురేంద్ర, ప్రాంతీయ సమన్వయకర్త డా?.వి.చక్రపాణితో కలిసి గ్రూప్-1 పరీక్ష సన్నద్ధతలో భాగంగా బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు 27 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,9వేల384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ క్రమంలో బయోమెట్రిక్ హాజరు నమోదు చాలా కీలకమని,విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు.బయోమెట్రిక్ నిర్వహణకు అందరు సుశిక్షితులు కావాలని, సహకారంగా పోలీసు బయోమెట్రిక్ బృంద సభ్యులు ఉంటారని, అందరు కలిసికట్టుగా పని చేసి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు.పరీక్షా కేంద్రాలకు కేటాయించిన 71 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు "హాండ్స్ ఆన్"పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణ పరీక్ష నిర్వహణలో ఉపయోగపడుతుందని తెలిపారు. పోలీస్ బయోమెట్రిక్ అధికారి ప్రమోద్, సహాయ అధికారి ముజాహిద్, బయోమెట్రిక్ సమన్వయకర్త జాడి మహేష్లు ఇన్విజిలేటర్లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

# భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలి

### - ఏరియా జీఎం ఏ మనోహర్






**మందమర్రి టౌన్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.**

పర్యావరణాన్ని రక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిఎం కార్యాలయంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ సదస్సుకు ముఖ్యఅతిథిగా జీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆవిష్కరించిన పర్యావరణ సందేశ కరపత్రాన్ని ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్ ఉద్యోగులకు చదివి వినిపించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని, దీంతో భూమిని రక్షించుకోవడం, సంరక్షించుకోవడం వంటి తక్షణ అవసరాలను గుర్తు చేసుకున్న వారం అవుతామని తెలిపారు. వాతావరణ సమతుల్యతను, జీవావరణ వ్యవస్థలను దెబ్బతినకుండా కాపాడడం మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తమ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, అదేవిధంగా మొక్కలను నాటి, వాటిని పెంపకం చేయడంతో పర్యావరణ సమతుల్యతకు దోహదం చేసిన వారు అవుతాయన్నారు. ఇటీవల కాలంలో ప్రతి కార్యక్రమంలో టిష్యూ పేపర్ వాడకం అధికంగా పెరిగిందని, టిష్యూ పేపర్ తయారికి చెట్లను నరికి, వాటి కలపతో టిష్యూ పేపర్ తయారు చేస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు పరోక్షంగా పర్యవరణ సమతుల్యతకు భంగం వాటిల్లడానికి కారణమవుతున్నామన్నారు. వాతావరణ మార్పు, అడవుల నిర్మూలన, కాలుష్యం వంటివి మన భూమిని, మన ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ సిబ్బందికి, చుట్టుపక్కల ప్రజలకు పర్యావరణహితమైన సుమారు 200 జ్యూట్ సంచులు పంపిణీ చేసిన అనంతరం జిఎం కార్యాలయ సిబ్బందిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అన్ని విభాగాల హెచ్ఓడి లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---

### గ్రామీణ విద్యార్థులను

# ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న సిఓఈ

### - నీట్-2024 ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు - పరీక్షకు హాజరైన 26మందిక్వాలిఫై - 404 మార్కులతో కళాశాల టాపర్ గానిలిచిన జుమ్మిడి ప్రణయ్. అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి



**బెల్లంపల్లి టౌన్ జూన్ 5 సూర్య మేజర్ న్యూస్**

10వ తరగతి లో ఆరుగురికి 10/10 జిపిఏ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు,ఐఐటి,ఎన్ ఐటిల్లో అడ్మీషన్స్ ఇలా పరీక్షలు ఏవైనా ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తున్నారు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఒఈ)బెల్లంపల్లి విద్యార్థులు. అదేక్రమంలో మంగళవారం విడుదలైన నీట్-2024 ఫలితాల్లో కళాశాలనుండి పరీక్షకు హాజరైన 26మంది విద్యార్థుల్లో 11మంది క్వాలిఫై అయినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో జుమ్మిడి ప్రణయ్ 404 మార్కులు సాధించి 34146 ఆలిండియ కేటగిరి ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచాడు.కౌటాల మండలం బోదంపల్లి గ్రామానికి చెందిన వనిత-పెంటయ్య ల కుమారుడు.ఇంటర్మీడియట్ పూర్తి చేయగానే యంబిబియస్ సీటు సాధించడంపట్ల వారు అనందానికి అవదుల్లేవు. అదేవిధంగా గోమాస ఆఖిల్ 375 మార్కులు 42529 ర్యాంకు,మౌల్కర్ శివకృష్ణ 333 మార్కులు 56456 ర్యాంకు),యెరెకర్ నికిత్ 293 మార్కులు 1345 పి.డబ్ల్యు.డి ర్యాంకు సాదించారు.గత సంవత్సరం నీట్ కౌన్సిలింగ్ సీట్ల కెటాయింపును బట్టి వీరిలో ఇద్దరికి యంబిబియస్ మరో ఇద్దరు ఆయుర్వేదిక్,హెూమియో మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.అత్యుత్తమ ఫలితాలతో ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న బెల్లంపల్లి సిఓఈ అధ్యాపకులను మరియు ప్రిన్సిపాల్ సైదులును ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందించారు.ఈ సందర్భంగా బుదవారం కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు మిఠాయిలు పంచుకొని ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్,అధ్యాపకులు పిన్నింటి కిరణ్,మిట్ట రమేష్,అనుముల అనిరుద్,చందా లక్ష్మీ నారాయణ,నాగిని శ్రీరామ వరమ,యండి.రఫి,ఆకెనేపల్లి రాజేష్,కట్ల రవీందర్ సూపరింటిండెంట్ అవదూత రాజశేఖర్,సిబ్బంది తేజశ్వి,ఆర్ సమెందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

### -ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ధృవ పత్రాల పరిశీలన

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ రోస్టర్ ఆధారంగా గ్రూపుకు 40 మంది చొప్పున మొత్తం 160 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక జాబితాను కళాశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ఒరిజినల్ టి.సి., బోనఫైడ్, పదవతరగతి ఆన్లైన్ మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2ఫోటోలతో పాటు 2 సెట్లు జిరాక్స్ కాపిలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు పాత్రధారులు కావాలని బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రేంజ్ కార్యాలయం నుండి ప్రధాన రహదారుల గుండా రెబ్బెన ఇంచార్జ్ రేంజ్ అధికారి శ్రీధరాచారితో కలుషి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందన్నారు. దాన్ని తగ్గించడంలో ప్రతి వ్యక్తి ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. మానవ అవసరాలకోసం ఎప్పుడైతే ప్రకృతిని నాశనం చేయటం ప్రారంభించామో అప్పుడే పతనం ప్రారంభమైందని అన్నారు. చివరకు మానవ మనుగడే ప్రశ్నార్థకం అయ్యే దశకు చేరబోతోందన్నారు. పరిశ్రమల నుంచి, వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని, భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవని తెలిపారు. వీటి నివారణ కోసం సాధ్యమైనంత వరకు మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కల వల్ల కావలసినంత ఆక్సిజన్ లభించడంతో పాటు పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సరోజరాణి, రాజేశ్వరాచారి, సెక్షన్అధికారులు సాయి, సతీష్, భగవంతరావు, సత్యనారాయణ, బీట్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో భాజపా నేతల సంబరాలు

### - అరిగెల ఆధ్వర్యంలో టపాసు కాల్చిన కార్యకర్తలు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగష్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో బుధవారం భాజపా సీనియర్ నాయకులు,జడ్పీటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు,మొదటగా టపాసులు పేల్చి,స్వీట్లు పంచుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి పనులతోనే ఆదిలాబాద్ పార్లమెంట్లో స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందనీ అన్నారు,అనంతరం అరిగేలను వివిధ గ్రామల నుంచి వచ్చిన భాజపా కార్యకర్తలు శాలువాతో సన్మానించి,స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో ఏంఆర్పిఎస్ నాయకుడు కేశవ్ మాదిగ,వైస్ ఎంపీపీ సుంకరి మంగ పెంటయ్య,నాయకులు ప్రసాద్ గౌడ్, గాజుల.సత్యనారాయణ,ఐలవేని సంతోష్,రుకుం ప్రహ్లద్,బండి రవి,బాపు ,దాసరి మల్లేష్,



## సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల,05జూన్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 13 నుండి నిర్వహించనున్న సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం పొందేందుకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి నూతన దివ్యాంగ ధృవీకరణ పత్రం, గతంలో పొందిన ధృవీకరణ పత్రం కాలపరిమితి ముగిసిన వారు పునఃరుద్దరణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 13న శారీరక వికలాంగులు-ఆర్థో (50), 19న మానసిక వికలాంగులు (50), 21న కంటిచూపు (30), 25న మూగ, చెవుడు (50) అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గం.లకు స్లాట్ ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 కొరకు దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య

**మంచిర్యాల,05జూన్, సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ రంగాలలో అభిరుచి, ప్రతిభ కలిగిన 18 సం.ఎలోపు బాలబాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిష్కరణ రంగంలో ఏ రంగంలోనైనా సానుకూలంగా ప్రభావితం చేసే ఆవిష్కరణలు పరిగణలోకి తీసుకోబడతాయని,సామాజిక సేవ రంగంలో మహిళలు, పిల్లలు, ఇతరుల హక్కుల పట్ల సంఘాన్ని ప్రేరేపించడం, నిర్వహించడం,సమీకరించడం వంటి నాయకత్వ నైపుణ్యాలు, పర్యావరణ రంగంలో తీవ్రమైన స్థాయిలలో పర్యావరణ సమస్యలలో స్థిరమైన ప్రయత్నాలు / విజయాలు, క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో స్థిరమైన విజయాలు,కళ, సంస్కృతి రంగంలో కళ,సంగీతం (గాత్రం, వాయిద్యం), నృత్యం, పెయింటింగ్ ఇతరత్రా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సాంస్కృతిక వారసత్వం, విజయాలను ప్రోత్సహించడానికి స్థిరమైన ప్రయత్నాలు, సైన్స్ టెక్నాలజీ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్, టెక్నాలజీ సమస్యలలో స్థిరమైన విజయాలు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి, అర్హత గల బాలబాలికలు వ్యక్తిగత / ఆయా రంగాలలో పని చేసే సంస్థలు తమ దరఖాస్తులను జూలై 31వ తేదీ లోగా ఆన్లైన్లో అవార్డు పోర్టల్ https://awards.gov.in లో నమోదు చేసుకోవాలని, బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ఇండియా కూటమిని ఆదరించిన

## ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

### - కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానవత్ గోవింద్ నాయక్.

ఖానాపూర్ రూరల్ జూన్ 6 సూర్య మేజర్ న్యూస్

చేసిన అభివృద్ధి చెప్పుకోలేని దుస్థితిలో ప్రజల మధ్య నిత్యం మత వైషమ్యాలను పెంచుతూ పాలన సాగించాలని చూసిన బిజెపికి దేశ ప్రజలు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరికీ అభ్యున్నతికి పని చేస్తామని చెప్పిన ఇండియా కూటమికి గౌరవప్రదమైన సంఖ్యలోకి లోకసభ సీట్లు గెలిపించిన దేశ ప్రజలందరికీ ధన్యవాదములు.



భవిష్యత్తు అంతా ఇక ఇండియా కుటమిదేనని ప్రజలు తమ తీర్పు ద్వారా తెలియజేశారు. దేశం మారుతుంది -కాంగ్రెస్నే కోరుతుంది అనే నినాదానికి బలం చేకూరుస్తూ లోక్ సభ ఎన్నికలలో వందల స్థానాలల్లో గెలిపించారు.తెలంగాణా రాష్ట్రంలోనూ ఆశించిన దానికంటే కొంత తక్కువ సీట్లు కాంగ్రెస్ గెలుపొందినప్పటికి.8 స్థానాలో గెలిపించి గౌరవనీయమైన స్థానంలో నిలబెట్టిన రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు.

## ఇంచార్జ్ డిటిఓ సంతోష్కి

### ఆటో డ్రైవర్ల సమస్యలపై వినతి పత్రం అందజేసిన బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్



**బెల్లంపల్లి టౌన్, జూన్ 5 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా ఆటో డ్రైవర్ల గత కొన్ని సంవత్సరాలుగా ఆటో జీవితంగా ఎంచుకొని జీవనం సాగిస్తున్నాం కుటుంబ సమస్యల వల్ల కొంతమంది ఆటో డ్రైవర్లు చదువు లేనందున ఆటో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోలేకపోయాము ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కావాలి అంటే కంప్యూటర్ టెస్ట్ ద్వారా లెర్నింగ్ లైసెన్స్ పొందాల్సి ఉంది. చదువు లేనందువలన మాకు కంప్యూటర్ టెస్ట్ ను మినహాయించి మాకు ఆటో డ్రైవింగ్ లైసెన్స్లు ఆటో యూనియన్ల ద్వారా ఆటో నడిపి చూపించిన వారికి ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలరని మా యొక్క మనవి. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఫైనాన్స్ ఆఫీస్ల ద్వారా సెకండ్ హ్యాండ్ ఆటోలు కొనుగోలు చేసిన వారంతా ఆటో కు సంబంధించిన ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పొల్యూషన్ పేపర్లు చేయించుకోలేకపోతున్నారు దయచేసి ఇది గమనించి ఫైనాన్స్ ఆఫీసుల ద్వారా కొనుగోలు చేసిన ఆటోలకు మా పేర్ల మీద చేయించుకోవాలంటే కావడం లేదు కావున మాయందు దయ తలిచి ఫస్ట్ ఎవరైతే ఆటో కొనుగోలు చేసినవారు ఉన్నారు. వారికి ఫైనాన్స్ ఆఫీసులకు నోటీసులు పంపించి మా ఆటో పర్మిట్ ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చేయించుకునే భాగ్యం కలిగించండి.గత లాక్డౌన్ సమయంలో మాకు సంబంధించిన ఆటో డ్రైవింగ్ లైసెన్సులు రెన్యువల్ పడిపోయాయి ఆటో డ్రైవింగ్ లైసెన్సులు నేరుగా ఆర్టీఏ ఆఫీసులో ద్వారా ప్రభుత్వానికి కట్టే ఫెనాల్టీ మినహాయించి ఇలాంటి పెనాల్టీ లేకుండా ఒకసారి రెన్యువల్ చేయించుకునే అవకాశాన్ని కలిగించాలి విన్నవించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కట్ట రామకుమార్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మించబడిన డబల్ బెడ్ రూమ్ వాసులకు శుభవార్త

**ఖానాపూర్ రూరల్ జూన్ 6 సూర్య మేజర్ న్యూస్**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సెల్ టవర్ లేక ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కౌన్సిలర్ షబ్బీర్ పాషా మొన్న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంకు తెలియజేయడంతో బుధవారం సంబంధిత సెల్ టవర్ అధికారులతో నూతన సెల్ టవర్ నిర్మాణం కోసం స్థలంను పరిశీలించామని, త్వరలోనే కాలనీవాసుల కోరిక మేరకు సెల్ టవర్ ఏర్పాటు చేయిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవారు అనారోగ్యానికి గురైతే ఎమర్జెన్సీ హాస్పిటల్ ఖానాపూర్ రావడానికి తీసుకెళ్దాం అన్న ఆటోలకు ఫోన్ కలవని స్థితిలో అక్కడ సిగ్నల్ లేకుండా పోయిందని,దాని ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ,ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకుని సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్ ,నంది రామన్న ,సెల్ టవర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

గురువారం 06 జూన్ 2024

## బావిలో దూకి వృద్ధురాలి మృతి

**జైనూర్ మే 05 సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ మండలంలోని పిక్ల తండా గ్రామానికి చెందిన బోడా దేవులి బాయి( 59) అనే వృదురాలు మద్యం మత్తులో బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది .లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దేవులి బాయి కొడుకు బోడ శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవులి బాయి గత కొన్ని నెలల నుంచి మద్యానికి అలవాటు పడి బానిసైంది ,తాగిన మత్తులో ఇంటి వాళ్లతో ఇరుగుపొరుగు వాళ్లతో రోజు గొడవలు పడేది, ఇలా మహిళలు తాగి గొడవ పడడం మన సంస్కృతి విరుద్ధమని కొడుకు మందలించడంతో, తన సోదరుడు ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ,జీవితంపై విరక్తి చెంది గ్రామ సమీపంలో గల వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నది. ఇరుగుపొరుగు వాళ్ళు చూసి శంకర్‌కు సమాచారం అందించగా శంకర్ పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పర్యావరణంపై చైతన్యం కల్పించండి.



**అదిలాబాద్ టౌన్,05జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న పర్యావరణంపై చైతన్యం కల్పించాలని ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటో గ్రాఫర్ లింగంపల్లి కృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రభుత్వ అగ్రికల్చర్ యునివర్సిటీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పర్యావరణంపై కృష్ణ తీసిన రైతు నేస్తాలు వివిధ రకాల పక్షులు వన్యప్రాణుల అద్భుతమైన చిత్రాలను ప్రొజెక్టర్ పై చూపిస్తూ వాటి ఆవశ్యకతను చూపిస్తూ పర్యావరణం ను ఎలా కాపాడాలి అని వివరించారు. కృష్ణ తీసిన చిత్రాలు ఆయన వాటి గురించి వివరించిన తీరును విద్యార్థులు, కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రీధర్ చౌహాన్ కృష్ణను అభినందించారు. ఇటువంటి ఫోటోలు ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.రెండు గంటల పాటు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పర్యావరణం రోజు రోజుకు కాలుష్యం ఐపోతుందని,అడవులు అంతరించి పోతున్నాయి.దీంతో పక్షులు,వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకం ఐపోతుందని తెలిపారు. పర్యావరణంను కాపాడేందుకు ప్రతి విద్యార్థి ముందుకు రావాలని,ముఖ్యంగా గ్రామాల్లో పర్యావరణ విషయంపై పల్లె ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పర్యావరణం కాలుష్యం ఐతే కాలుష్యం పెరిగిపోయి ప్రమాదకరమైన వ్యాధులు సంభవించే అవకాశాలు లేకపోలేదన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు సురేష్‌లు పాల్గొన్నారు.

## అదిలాబాదులో పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు

**అదిలాబాద్ టౌన్,05జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమితో ఎన్నికల్లో విజయ బేరి మోగించిన సంగతి తెలిసిందే అందులో ముఖ్యపాత్ర వహించిన కొణిదెల పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో దాదాపుగా 70 వేలకు పైగా మెజార్టీతో గెలవడంతో ఆ విజయాన్ని పురస్కరించుకొని అదిలాబాద్ జిల్లా పవన్ కళ్యాణ్ అభిమానులు జిల్లా కేంద్రంలో టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ వాళ్ల అభిమాన నటుడు నాయకుడు గెలుపొందడంతో వాళ్ల సంబరాలు సంబరాలు అంటాయి. ఈ గెలుపు పవన్ కళ్యాణ్ ది కదు ఆయన అభిమానులకు సొంతం అయ్యిందని అదిలాబాద్ అభిమానులు ఆంధ్రప్రదేశ్ జనసేన మరియు పవన్ కళ్యాణ్ అభిమానులను అభినందించారు అదేవిధంగా కూటమిలో గెలిచిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కార్తీక్ వినయ్ అక్షయ్ శ్రీనివాస్ ధీరజ్ వంశీ మహేందర్ సంజీవ్ అభిమానులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ గనులలో విజయోత్సవ సంబరాలు



**శ్రీరాంపూర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్‌లోని అన్ని గనులలో, ప్రతి డిపార్ట్ మెంట్‌లో ఐఎన్ టియుసి. శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ గెలిచి నందుకుకు బుధవారం ఉదయం 7 గంటలకు విజయోత్సవ సంబరాల్ను నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఎస్ ఆర్ పి 3 &3ఎ మైన్&సి ఎస్ పి లో శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. వారంతా కలిసి బాంబులు పేల్చి సీట్స్ పంచి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్, మన యూనియన్ సెక్రటరీ జనరల్ పెద్దలు బి జనక్ ప్రసాద్ నాయకత్వంలో కష్టపడినటువంటి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఐ ఎన్‌టియుసి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు. మనం అనుకున్న మెజార్టీ కంటే భారీ మెజార్టీతో గెలిపించుకున్న మనం ఇదే ఒరవడితో భవిష్యత్తు జరగబోయే ఎన్నికలలో కూడా పనిచేయాలని సింగరేణి కార్మికుల కోసం ఎంపీగా మనకు ఇచ్చిన మాట నిరంతరం కృషి చేయడానికి వంశీకృష్ణ సిద్ధంగా ఉన్నారని, కార్మిక వర్గం కోసం వారి హక్కులను కాపాడడం కోసం కార్మికులకు రావాల్సిన రెండవ పెన్షన్ కోసం ఇన్కమ్ టాక్స్ మినహాయింపు కోసం కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం వారు కృషి చేస్తారని, అందుకు యూనియన్ కూడా వారికి సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర ఉపాధ్యక్షులు కలవెన శ్యామ్, కేంద్ర డిప్యూటీ సెక్రటరీ గరిగే స్వామి ,ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు జె నర్సింగ్, ఎస్ ఆర్ పి 3 & 3ఎ లో కేంద్ర సెక్రెటరీ గోపాల్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ వీరమల్లు శ్రీనివాసరావు, సుధాకర్,పిట్ నాయకులు వనదీప్ వేణు సీఎస్పీ లో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ బుస రమేష్,కొమ్ము వెంకన్న, అరకల శ్రీనివాస్, గుండ సత్తయ్య, పిట్ సెక్రటరీ అమర్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదురుగాలితో భారీ వర్షం

**జైనూర్ మే 05 సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.కేంద్రంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది.బుధవారం ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై ఉండి ఒక్కసారిగా భారీ వర్షం పడుతుండడంతో వివధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు ఎక్కడివారు అక్కడే ఇరుక్కుపోయారు.భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. మండలం కేంద్రంలో గాలి వాన భీభత్సంతో చెట్టులు ఇళ్ళు ధ్వంసమయ్యాయి. ఈదురు గాలులకు నివాసాలపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి.ఫలితంగా వర్షానికి ఇళ్లలోని సరుకులు తడిసిపోయి నివాసితులు ఇబ్బందుల పాలయ్యారు.



## సబ్సిడీ విత్తనాల కోసం రైతుల ఎదురుచూపులు

### -ఖరీఫ్ కు సిద్ధమవుతున్న రైతులు

**జైనూర్ జూన్ 05 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ ప్రతి ఏడాది ఖరీఫ్ పంట సాగు పనులు జూన్ మొదటి వారం మిరుగు తర్వాత ప్రారంభమయ్యేది, రైతులు పంట సాగు కోసం తమ పంట పొలాలను సిద్ధం చేశారు.జూన్ మొదటి వారంలో మిరుగు తర్వాత వర్షాలు కురిసేవి కానీ ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురవడం వల్ల పంట సాగు కోసం ప్రభుత్వపరంగా ప్రతి ఏడాది ఇచ్చే సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వపరంగా విత్తనాలు, ఎరువులు ప్రతి ఏడాది రైతులకు ముందుగానే పంపిణీ చేసేవారు. ఈ ఏడాది ప్రభుత్వ పరంగా విత్తనాలు, ఎరువులు సరఫరాలో ఆలస్యం కావడంతో రైతులు సబ్సిడీ విత్తనాలు, ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం రైతులకు - త్వరగా విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని చాలామంది రైతులు కోరుతున్నారు. జూన్ మొదటి వారంలో మిరుగు - తర్వాత వర్షాలు ప్రతి ఏడాది పడడం జరుగుతుంది. కానీ ఈ ఏడాది ముందుగానే వర్షాలు పడడంతో పంట సాగుపై రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే గిరిజనేతర్లు పంట సాగు కోసం విత్తనాలు, ఎరువులు డీలర్ల నుండి దుకాణాల ద్వారా కొనుగోలు చేసుకుంటున్నారు.పట్టా పాస్ పుస్తకాలు ఉన్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సాగ్ కోసం పంట రుణాలు బ్యాంకుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా విత్తనాలు, ఎరువులు మంజూరైన అధికారులు మాత్రం సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వపరంగా సబ్సిడీపై విత్తనాలు త్వరగా సరఫరా చేసి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ అధికారులు పంట సాగుపై విత్తనాల కొనుగోలు విషయాలపై నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తలపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఎప్పుడు వస్తాయోనని రైతులు ఎదురు చూస్తున్నారు.

## మేం కూడా పిఠాపురం ఎమ్మెల్యేతాలుకే

### .. అదిలాబాద్ అభిమానులు



**ఆదిలాబాదు టౌన్,05జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్షన్లు అయిన నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గం పేరుతో గెలుపొందుతున్నాడని ముందే అభిమానులు డంక మోగించిన సంగతి తెలిసిందే .అదే కాదు ఆ అభిమానులు పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని బైకులకు,ఆటోలకు, కార్లకు మరియు సెల్ఫోన్ బ్యాక్ కవర్లకు రేడియంలో వేయించుకున్న సంగతి సోషల్ మీడియాలో బాగానే వైరల్ జరిగిన సంఘటన తెలిసిందే. అది ఆంధ్రప్రదేశ్లో కానీ తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లాకు చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని సంతోషాన్ని ఆటో డ్రైవర ఆయన ఆటోకు పవన్ కళ్యాణ్ ఫోటోతో మనల్ని ఎవ్వరు ఆపేది అనే కోడ్ మరియు పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని కూడా వేయించుకొని పవన్ కళ్యాణ్ పై ఆయనకున్న అభిమానాన్ని చూపించారు. ఆ ఆటోతో పవన్ కళ్యాణ్ అభిమానులు ఫోటోలు తీసుకుంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

## బెల్లంపల్లి ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు

**బెల్లంపల్లి టౌన్ జూన్ 5 సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లి ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి పదవీ విరమణ పొందడంతో కమిషనర్ పోస్టు ఖాళీ అయింది. దీంతో మందమర్రి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,05జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.



పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు హాల్ టిక్కెట్లను టి.జి.పి.ఎస్.సి. వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, ఉదయం 9గం.ల నుండి 10 గం.ల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం.ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగా నిర్ధారించుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే వ్యక్తిగత ఓ.ఎం.ఆర్.షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని,అట్టి వివరాలతో పాటు, పరీక్ష నియమ, నిబంధనలను సరి చూసుకోవాలని తెలిపారు. పరీక్షలో అభ్యర్థులకు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా నమూనా ఓ.ఎం.ఆర్. షీట్ను వెబ్సైట్లో పొందుపర్చడం జరిగిందని తెలిపారు.అభ్యర్థులు పాటించవలసిన నియమాలను హాల్ టిక్కెట్లపై కూడా ముద్రించడం జరిగిందని,అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో 9.30 గం.లకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరుగుతుందని,బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా ఏ అభ్యర్థి కూడా పరీక్ష కేంద్రం నుండి బయటకు వెళ్ళరాదని,ఒకవేళ వెళ్ళినట్లయితే అట్టి అభ్యర్థి ఓ.ఎం.ఆర్.షీట్ పరిగణలోకి తీసుకోబడదని,బయోమెట్రిక్ తీసుకునేందుకు అభ్యర్థుల చేతివేళ్ళపై ఎలాంటి మెహందీ, తాత్కాలిక టాటూస్, ఇతరత్రా ఉండరాదని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (కాలిక్యులేటర్, పేజర్,ట్యాబ్ లెట్లు,పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్స్,లాగ్బుక్స్,లాగ్ టేబుళ్ళు,వ్యాలెట్, హ్యాండ్బ్యాగ్,జోలాస్, పౌచెస్, ఫ్రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూస్ట్, జువెల్లరీ, ఇతర ఉపకరణాలు, రికార్డింగ్ పరికరాలు మొదలగు) ను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ప్రతి అరగంటకు ఒకసారి సమయాన్ని తెలియజేసేలా గంట మ్రోగించడం జరుగుతుందని,అభ్యర్థులు ఇన్విజిలేటర్ల ద్వారా సమయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే ముందుగానే పరీక్ష సంబంధించిన ప్రతి నియమ, నిబంధనలను చదువుకొని పూర్తిగా తెలుసుకొని ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ / బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో పాటు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఏదైనా ఒక ఫొటో గుర్తింపు కార్డు (పాస్పోర్ట్, పాన్కార్డు, ఓటరు కార్డు, ఆధార్కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా) తీసుకురావాలని, క్రొత్తగా దిగిన పాస్పోర్ట్ సైజ్ ఫొటో హాల్ టిక్కెట్పై అతికించాలని తెలిపారు. హాల్ టిక్కెట్పై ఫొటో సరిగా లేనట్లయితే టి.జి.పి.ఎస్.సి. వెబ్సైట్లో ఉంచిన అండర్ టేకింగ్ నమూనా తీసుకొని 3 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలపై గెజిటెడ్ అధికారుల సంతకం / ఆఖరుగా చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకం తీసుకొని రావాలని తెలిపారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి, సహాయం కొరకు ప్రత్యేక హెల్ప్లైన్ నం. 08736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**నేరడిగొండ, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని దూద్ గండి వద్ద లారీ ఢీకొని ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు బుధవారం రోజున ఉదయము దూదకండి సమీపంలో బ్లూ కలర్ పాయింట్ తెల్ల టీ షర్టు బాగా పెరిగిన వెంట్రుకలతో ఉన్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి పోవు ట వలన మృతి చెందినట్లు తెలిపారు ఈయన నాలుగు ఫీట్ల ఐదు ఇంచుల ఎత్తు ఉన్నాడని ఈయన నేపాల్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు ఈయన మృతదేహాన్ని రిమ్స్ లో భద్రపరిచినట్లు తెలిపారు ఎవరైనా తెలిసినచో పోలీసులను సంప్రదించాలని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భద్రత పై అవగాహన కార్యక్రమం

**కాసిపేట,జూన్ 5,సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లెయిన్ లో ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా సేఫ్టీ




ఆఫీసర్ రవీందర్,గ్రూప్ ఎజెంట్ రామదాసు ప్రసంగిస్తూ ఉద్యోగులందరూ జూన్ మాసంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు రక్షణ సూత్రాలు పాటిస్తూ జాగ్రత్తగా ఉత్పత్తి సాధించాలని సూచించారు.కార్యక్రమంలో గని మేనేజర్ లక్ష్మీ నారాయణ, ఏఐటియుసి పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, సుపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**కాసిపేట, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**






మందమర్రి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గని మేనేజర్ భూషంకరయ్య మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలనీ,మొక్కలను విరివిరిగా పెంచాలనీ కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు దాగం మల్లేష్, మినుగు లక్ష్మీ నారాయణ,ఉద్యోగులు పాల్గొన్నారు.



# గ్రూప్ -1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్ జూన్ 05, సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 9 న జరిగే గ్రూప్ -1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై పరిశీలకులు, చీఫ్ సూపరిండెంట్లు, రూట్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టీజీపీఎస్సీ కమిషన్ నిబంధనలను అభ్యర్థులు, అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్ష రాయబోవు అభ్యర్థులకు, విధులు నిర్వహించే సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అభ్యర్థులంతా తమ హాల్ టికెట్ల పైన తాజా పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించాలని, ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, బూట్లు, సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. ఉదయం పదిగంటలలోపు పరీక్ష కేంద్రాలలోకి చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదన్నారు. ఉదయం 10.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తర్వాత పరీక్ష పూర్తయ్యేదాకా బయటకి పోనివ్వడం జరగదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బందికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహిస్తామని, కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష పత్రాలు, సామాగ్రి తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈసమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త గంగారెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 4 రోజులుగా పాడిబండ గ్రామ పంచాయతీలోని 11 గ్రామాలకు చీకటి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని 11 గ్రామాల ప్రజలు 4 రోజులుగా చీకటితో సతమతమవుతున్నారు, ఇటివల కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభాలు విరగడంతో ఉరుములతో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడం వల 4 రోజులుగా మండలంలోని పాడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామ ప్రజలు కరెంట్ లేక రాత్రి సమయంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆదివాసి సేన ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సీడం కైలాష్ ఆవేదన వ్యక్తంచేశారు, విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయం తెలిపిన 4 రోజుల నుంచి స్పందించడం లేదని ఆయన అన్నారు, ఇక నైన విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మాకు ఇంతకుముందు ఎస్ఈ ఉండే అప్పుడు చిర్రకుంట నుంచి దాంపూర్ వరకు రోడ్డు తీరంగా 11 కెవి లైన్ సాంక్షన్ చేసాడు.కానీ ఇప్పటివరకు పని మొదలు పెట్టలేదు.ఈ కార్యక్రమంలో కుమురం లక్ష్మి, తోడసం భాగ్యలక్ష్మి, పూసం రమ్య, దుర్వా రేణుక, సిడం జంగుబాయి, దూర్వ యమునా, సోయం లక్ష్మి, సీడం మణిక్ రావు, గోడం కాంతారావు, నైతం రాజు, దుర్వా సక్కు, సీడం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



శిక్షణలో ప్రతి అంశాన్ని

# ఏకాగ్రతతో నేర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల టౌన్,05, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో భాగంగా అందిస్తున్న శిక్షణలో ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో నేర్చుకొని పరీక్షలో ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ప్రాంతీయ సమన్వయకర్త డా.చక్రపాణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష చాలా ముఖ్యమైనదని, నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని తెలిపారు. జూన్ 9వ తేదీన ఉదయం స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు కేటాయించిన రూట్ల ప్రకారంగా రూట్ అధికారులతో పరీక్ష సంబంధిత ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్.,ఇతర సామాగ్రి పోలీసు బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు చేరుకున్న సామాగ్రి, పత్రాలను ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకుల సమక్షంలో వీడియో చిత్రీకరణతో తెరువాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి వచ్చిన అభ్యర్థుల హాల్ టిక్కెట్, ఫొటోగ్రాఫ్స్, సంతకాలు, ఓ.ఎం.ఆర్. షీట్లు ఆయా ఇన్విజిలేటర్లు పరిశీలించాలని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (కాలిక్యులేటర్, పేజర్, ట్యాబ్లెట్లు, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్స్, లాగ్బుక్స్, లాగ్ టేబుళ్ళు, వ్యాలెట్, హ్యాండ్బ్యాగ్, జోలాస్, పౌచెస్, వైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చాట్స్, లూసీట్స్, జువెల్లరీ, ఇతర ఉపకరణాలు, రికార్డింగ్ పరికరాలు మొదలగు) ను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. పరీక్ష కేంద్రానికి సంబంధించిన ముఖ్య పర్యవేక్షకులకు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాల్లో అభ్యర్థులు కూర్చునే విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నంబరింగ్ నిబంధనల మేరకు చేయాలని తెలిపారు. దివ్యాంగులకు వారికి సంబంధిత దివ్యాంగ ధృవపత్రాలు, ఎంపిక అనుసరించి టి.జి.పి.ఎస్.సి. నిబంధనల మేరకు 50 నిఎిల అదనపు సమయాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల కొరకు పరీక్ష సంబంధించిన గుర్తింపు కార్డు కలిగిన మహిళా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్ష సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

**కాగజ్ నగర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని పలు ఎరువుల (ఫర్టిలైజర్స్) దుకాణాల్లో బుధవారం పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు



నిర్వహించారు. పట్టణ సీఐ శంకరయ్య, వ్యవసాయ శాఖ ఎడిఎ మనోహర్, ఏఓ రామకృష్ణ తదితరులు పట్టణంలోని ఆయా ఎరువుల దుకాణాలు, ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు.

గడ్డం వంశీకృష్ణ గెలుపు

## సింగరేణికి మేలి మలుపు

- వంశీ గెలుపుతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గెలుపు సంబురాలు



**మందమర్రి టౌన్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.**

గడ్డం వంశీకృష్ణ గెలుపు, సింగరేణికి మేలి మలుపు అని కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ నాయకుడు మిట్ట సూర్యనారాయణ లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిపై బుధవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించి సందడి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఊహించినట్టుగానే పార్లమెంట్ ఎన్నికల్లో వంశి ఏకపక్ష విజయం సాధించారని, ఇది ప్రజల విజయమని, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడిగా,కాకా వెంకటస్వామి మనవడిగా వారి అడుగుజాడల్లోనే వంశీకృష్ణ కూడా నడుస్తారని అన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ నుండి కాపాడుకోవడానికి, కొత్త గనులను తీసుకురావడానికి పెర్క్స్ పై ఐటీ మాఫీ కావడానికి, కార్మికుల సొంతింటికలను నిజం చేయడానికి గడ్డం వంశికృష్ణ కచ్చితంగా కృషి చేస్తారనే నమ్మకం ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు. గడ్డం వంశీకృష్ణను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించిన కార్మిక లోకానికి, ప్రజానీకానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులురవి,గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ,నాయకులు స్వామి,తిరుపతి,పవన్,రమేష్ నాయక్, మురళి, రాజ్ కుమార్, రమేష్, మొండి, సతీష్,యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2024 ఫలితాల్లో ఆల్ఫోర్స్ జయకేతనం

**నిర్మల్,05జూన్, సూర్య మేజర్ న్యూస్**

అల్ఫోర్స్ విద్యా సంస్థలు సంచలన ఫలితాలకు,నాణత్యమైన విద్యకు మారుపేరని అందుకు నిదర్శనం వివిధ ఫలితాలలో అగ్రగామిగా ఉండడమే అని అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ఫోన్ ద్వారా నిన్న ప్రకటించిన నీట్-2024 ఫలితాల్లో స్థానిక నిర్మల్‌లోని నీట్ అకాడమీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాతోడ్ స్వాతి 480 మార్కులు ,3555 జాతీయ ర్యాంకు,సిద్రషకీపీన్ 420 మార్కులు సాధించినదని చెప్పారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు అభినందనలను తెలిపారు.విజయానికై అహర్నిహలు కృషి చేసినటువంటి అధ్యాపకులకు,నిరంతరం ప్రోత్సాహంఅందిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి కీర్తిప్రతిష్టలను పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్మిక సమస్యలపై

# ఏఐటియుసి నిరంతర పోరాటం

- పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలి
- యాజమాన్యం తక్షణమే గుర్తింపు పత్రం ఇవ్వాలి
- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**మందమర్రి టౌన్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక సమస్యలపై నిరంతరాయంగా ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందని, సమస్యల పరిష్కార దిశగా పోరాడేందుకు కార్మికులు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గని పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్



అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారామయ్య హాజరై మాట్లాడుతూ సింగరేణికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించి, జూన్ మాసంలోనే లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచినప్పటికీ, నేటి వరకు కూడా యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో స్ట్రక్చర్ సమావేశాలు జరగక, కార్మిక సమస్యలు పెండింగ్ లో ఉంటున్నాయని, యాజమాన్యం తక్షణమే గుర్తింపు పత్రం ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సింగరేణిలో ఇటీవల గని ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో, కార్మికుల కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో గని ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వలన ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు. బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలే విలువైనందున యాజమాన్యం ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన రక్షణ, భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన దాదాపు 30 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించలేదని, సింగరేణికి రావాల్సిన బకాయిలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, కోల్ ఇండియా మాదిరి కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. గని ప్రమాదంలో మరణించిన కార్మికులకు కోటి రూపాయల బీమా చెల్లించేందుకు యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు కోటి రూపాయల బీమా ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, యూనియన్ బ్రాంచ్ నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు సట్ల కొండయ్య, ప్రేమ్ లాల్, నాగేశ్వరరావు, ఉదారి శ్రీకాంత్, రాంబాబు, చందు, గుమ్మడి సంపత్, భగవాన్ రెడ్డి, జువ్వాజి శ్రీనివాస్, కొండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన వాతావరణంతోనే జీవరాశి మనుగడ సాధ్యం

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,05జూన్, సూర్య మేజర్ న్యూస్ :**

ఆరోగ్యకరమైన వాతావరణంతోనే జీవరాశి మనుగడ సాధ్యమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా స్త్రీ,శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల



సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం, సహజ వాయువు అందించే చెట్లతో జీవరాశి మనుగడ సాధ్యమని అన్నారు. ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరు



తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని, పండ్లు, కూరగాయల వేస్తో



స్వయంగా కంపోస్ట్ తయరు చేసి నివాస పరిసరాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ప్రతి ఇంట్లో,ప్రతి కార్యాలయంలో ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని, మొక్కలు నాటాలని, సమయానుసారంగా నీటిని అందించాలని తెలిపారు. ఇంటి నుండి



బయటకు వెళ్ళేప్పుడు ఇంటి నుండే సంచి / పాత్రను తీసుకువెళ్ళాలని, సమిష్టిగా కృషి చేసి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పొడి చెత్త, తడి చెత్తలను వేర్వేరుగా నిల్వ చేసి డంపింగ్ యార్డుకు తరలించేలా సహకరించాలని,కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అజయ్ కుమార్

**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అజయ్ కుమార్ అన్నారు. బుధవారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్మల్ మండలం కొండాపూర్ లోని బాలసదనం, అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటి పర్యావరణం యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలు ఎక్కువగా స్థాపించడం వలన పర్యావరణం లోపించి అనేక రకాలైనటువంటి వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఓజోన్ పొర పరిరక్షణ కోసం మనం పచ్చని చెట్లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ. నాగమణి, ఏ సి డి పి ఓ నాగలక్ష్మి ,సూపర్వైజర్ మంగళ ,బాలసదనం ఇన్చార్జి సూపరిండెంట్ ఎం.కవిత, సుమలత మధుసూదన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవి.మురళి , న్యాయవాదులు రాజలింగం, లింగా గౌడ్, నరేందర్ జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది ఎస్.రాజు, శ్రీనివాస్, నరేందర్ ,లక్ష్మణ్, మమత, శైలజ, కరుణ శ్రీ చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నల్ల.గంగాధర్ , సుప్రియ ,పద్మ శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**కడెం,జూన్ 5,సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కడెం మండల అంగన్వాడి సూపర్వైజర్ సెహనాజ్ పర్వీన్ అన్నారు. బుదవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో గల అంగన్వాడి టీచర్ ఎం లక్ష్మీ,మిషన్ శక్తి సిబ్బందితో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో చెట్లను నాటుదం పర్యావరణాన్ని కపాడుదం అనే నినాదలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు,విత్తనాలు నాటడం,మొక్కల పెంపకం పట్ల అంగన్వాడి బెన్ఫిషర్సు కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమలత,పుష్పలత, అంగన్వాడీ బెన్ఫిశర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు మరమ్మతుల పనులు వేగవంతం చేయాలి



**కడెం,జూన్ 5,సూర్య మేజర్ న్యూస్**

కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల పనులు వేగవంతంగ కొనసాగుతున్నాయని ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విటల్ అన్నారు. బుధవారం కడెం ప్రాజెక్టు మరమ్మత్తులను పర్యవేక్షించి మాట్లాడారు. ఈ జూన్ మాసంలో వర్షాలు పడనున్న నేపథ్యంలో ప్రాజెక్టు మరమ్మతుల పనులను వేగవంతంగ పూర్తి చేస్తున్నామన్నారు. ఏ విభాగం వారు ఆ విభాగంలో పనులు వేగవంతం చేశారన్నారు. ప్రాజెక్టు క్వాలిటీ వింగ్ వారు సైతం ప్రాజెక్టు యొక్క పటిష్టతను పరిశీలిస్తున్నారన్నారు. త్వరితగతిన ప్రాజెక్టు మరమ్మత్తుల పనులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డీఈ బోజాదాస్,ఎఈఈ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ పీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డు -2023"ను అందుకున్న ఏరియా హాస్పిటల్ ఏసీఎంవో డాక్టర్ ఉష

**రామకృష్ణాపూర్, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రనా మండలి హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ కు " టీజీ పీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డు - 2023" ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి శ్రీమతి వాణి ప్రసాద్ (ఐఏఎస్) ప్రిన్సిపల్ సెక్రెటరీ (ఈ ఎఫ్ ఎస్ టి) డిపార్ట్మెంట్ హైదరాబాద్ వారు డాక్టర్ ఉష ఏసీఎంవో ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ కి అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. మనోహర్ వీరికీ అభినందనలు తెలియజేశారు.



# చిగురించిన రుణమాఫీపై ఆశలు!

**- ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం - బ్యాంకర్లను వివరాలు కోరిన ప్రభుత్వం - గతేడాది డిసెంబర్ 7 వరకు కటాఫ్**
**- జిల్లాలో 4లక్షల మందికిపైగా రైతులకు లబ్ధి**




**బోథ్ జూన్ 05 సూర్య మేజర్ న్యూస్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 15లోగా కచ్చితంగా రూ.2లక్షల లోపు పంటరుణాలన్నింటినీ మాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. గత ఎన్నికల ముందు రైతులెవ్వరూ పంటరు ణాలు చెల్లించవద్దని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల పంట రుణాలను రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి,హామీ ఇచ్చారు. దీంతో జిల్లాలో చాలా వరకు రైతులు పంటరుణాలు బ్యాంకులకు చెల్లించలేదు. కొందరు రుణాలను రెన్యూవల్ చేసుకున్నప్పటికీ అనేక మంది రైతులు రెన్యూవల్ కూడా చేయించుకోని పరిస్థితి. దీంతో బ్యాంకర్లు యాసంగి సీజన్ లో రైతు లకు పంటరుణాలు అందించలేదు. దీంతో రైతులు విధిలేని పరిస్థితుల్లో పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల్లో ఒక టైన రుణమాఫీని కూడా చేస్తామని హామీ ఇచ్చారు. కానీ వివిధ కారణాలతోపాటు పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వం పంటరుణాలను మాఫీ చేయలేకపోయింది. తాజాగా ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో రుణమాఫీపై రైతుల్లో ఆశలు చిగురించాయి.

### డిసెంబర్ 7తేదీ కటాఫ్ గా నిర్ణయం

రూ.2 లక్షల వరకు పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను పంపించాలని బ్యాంకులను ప్రభుత్వం కోరినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభు త్వం పగ్గాలు చేపట్టిన గతేడాది డిసెంబర్ 7వ తేదీని కటాఫ్ గా నిర్ణయించి అప్పటిలోగా రూ.2ల క్షల రుణాలు తీసుకున్న రైతుల వివరాలను తీసు కుంటున్నట్లు తెలిసింది. ఒక్కో రైతుకు ఎన్ని రూ.ల క్షల పంటరుణాలు ఉన్నప్పటికీ కేవలం రూ.2లక్షల లోపు వరకు మాత్రమే మాఫీ చేయనున్నట్లు తెలుస్తుంది. ఈ నెలఖాలోగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.దీంతో సేట్ట్ లెవల్ బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) ప్రతినిధులు జిల్లా స్థాయిలోని బ్యాంకర్లకు నివేదికలను ఈ నెలాఖారులోగా అందించాలని కోరారు.

## రేపటి నుంచి బడిబాట కార్యక్రమం...డీఈవో

**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు విద్యాశాఖ సూచించిన మార్గదర్శకాల ప్రకారం బడిబాటను నిర్వహించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## కార్మికులు రక్షణ సూత్రాలు తప్పక పాటించాలి



**రామకృష్ణాపూర్, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా రామకృష్ణపూర్ సిహెచ్‌పిలో రక్షణ అవగాహన సదస్సు ను ఇంచార్జ్ ఎస్ ఈ చంద్రమౌళి నిర్వహించినారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ తప్పనిసరిగా రక్షణ సూత్రాలని పాటించాలని పని ప్రదేశంలో కూడా రక్షణ సూత్రాలని తప్పనిసరిగా పాటించాలని ప్రతి కార్మికుడు (ఎస్ఓపి) సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ నీ అనుసరించాలని ప్రతి ఒక్కరూ పి పి ఈ కిట్ ధరించాలని



అందరూ కూడా నిబద్ధతతో పనిచేయాలని కోరారు,ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ , ఫోర్ మెన్ శ్రీనివాస్, అటి చంద్రు, సిహెచ్ పి కార్మికులు పాల్గొన్నారు.

గడ్డం వంశీకృష్ణ గెలుపు

## సింగరేణికి మేలి మలుపు...వంశీ గెలుపుతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గెలుపు సంబురాలు

**మందమర్రి టౌన్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.**

గడ్డం వంశీకృష్ణ గెలుపు, సింగరేణికి మేలి మలుపు అని కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ నాయకుడు మిట్ట సూర్యనారాయణ లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిపై బుధవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఊహించినట్టుగానే పార్లమెంట్ ఎన్నికల్లో వంశి ఏకపక్ష విజయం సాధించారని, ఇది ప్రజల విజయమని, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడిగా, కాకా వెంకటస్వామి మనవడిగా వారి అడుగుజాడల్లోనే వంశీకృష్ణ కూడా నడుస్తారని అన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ నుండి కాపాడుకోవడానికి, కొత్త గనులను తీసుకురావడానికి పెర్క్స్ పై ఐటీ మాఫీ కావడానికి, కార్మికుల సొంతింటికలను నిజం చేయడానికి గడ్డం వంశికృష్ణ కచ్చితంగా కృషి చేస్తారనే నమ్మకం ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు. గడ్డం వంశీకృష్ణను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించిన కార్మిక లోకానికి, ప్రజానీకానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు అలుగుల రవి, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు కలమండ స్వామి, కృష్ణమోహన్, కొత్త తిరుపతి, పవన్, రమేష్ నాయక్, మురళి, రాజ్ కుమార్, రమేష్, మొండి, సతీష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలను గోదాంలో భద్రపరిచిన అధికారులు

**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయినందున, ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలను గోదాంలో భద్రపరిచి సీలు వేసారు.కార్యక్రమంలో ముధోల్ ఆర్డీవో కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు



కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, సయ్యద్ అజర్, గంద్రత్ రమేష్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2024 ఫలితాల్లో ఆల్ఫోర్స్ జయకేతనం




**నిర్మల్,05జూన్, సూర్య మేజర్ న్యూస్**

అల్ఫోర్స్ విద్యా సంస్థలు సంచలన ఫలితాలకు,నాణత్యమైన విద్యకు మారుపేరని అందుకు నిదర్శనం వివిధ ఫలితాలలో అగ్రగామిగా ఉండడమే అని అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ఫోన్ ద్వారా నిన్న ప్రకటించిన నీట్-2024 ఫలితాల్లో స్థానిక నిర్మల్‌లోని నీట్ అకాడమీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాతోడ్ స్వాతి 480 మార్కులు ,3555 జాతీయ ర్యాంకు,సిద్రషకీపీన్ 420 మార్కులు సాధించినదని చెప్పారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు అభినందనలను తెలిపారు.విజయానికై అహర్నిహలు కృషి చేసినటువంటి అధ్యాపకులకు,నిరంతరం ప్రోత్సాహంఅందిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి కీర్తిప్రతిష్టలను పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రత పై అవగాహన కార్యక్రమం

**కాసిపేట,జూన్ 5,సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లెయిన్ లో ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,గ్రూప్ ఏజెంట్ రామదాసు ప్రసంగిస్తూ ఉద్యోగులందరూ జూన్ మాసంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు రక్షణ సూత్రాలు పాటిస్తూ జాగ్రత్తగా ఉత్పత్తి సాధించాలని సూచించారు.కార్యక్రమంలో గని మేనేజర్ లక్ష్మీ నారాయణ, ఏఐటియుసి పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, సుపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

